




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక        ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 1 సంచిక :17 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : శ్రీకాకుళం | శుక్రవారం 30 జనవరి 2026 | వెల : 5/-రూ ॥
VOLUME :1 ISSUE : 17 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : SRIKAKULAM | FRI 30 JANUARY 2026 | PRICE : 5/- RS
Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



## ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు..
## హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన అజిత్ పవార్
- బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పెద్ద ఎత్తున హాజరైన ఎన్సీపీ కార్యకర్తలు
- అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్..

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి చెందిన సంగతి తెలిసిందే. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ఆయన అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే తదితరులు హాజరయ్యారు. అంత్యక్రియలకు పెద్ద ఎత్తున ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

- మిగతా 2లో...





## మేమంతా ఒకే మాటపై ఉన్నాం

- ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన శశి థరూర్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో శశి థరూర్ భేటీ
- పార్టీ నాయకత్వంతో అసంతృప్తిగా ఉన్నారన్న ఊహాగానాలకు తెర
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని స్పష్టీకరణ
- చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని థరూర్ ట్వీట్

- మిగతా 2లో...

## ఏపీలో హోంగార్డు ఆస్తులు
# రూ.20 కోట్లు...
## ఏసీబీ సోదాల్లో బట్టబయలు!



- విజయనగరం హోంగార్డు శ్రీనివాసరావుపై ఏసీబీ మెరుపుదాడులు
- సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- గతంలో ఏసీబీలోనే 15 ఏళ్లు పనిచేసినట్లు వెల్లడి
- అవినీతి అధికారులకు సమాచారం లీక్ చేసి డబ్బు సంపాదించినట్లు ఆరోపణలు

విజయనగరం జిల్లాలో ఓ హోంగార్డు అక్రమాస్తుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న నెట్టి శ్రీనివాసరావు అనే హోంగార్డు ఇళ్లు, ఇతర

- మిగతా 2లో...




## ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను
# 4 లేన్లుగా మార్చండి

- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- ప్రాజెక్టుల అమలులో ఏపీ బెంచ్‌మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ ( కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...
### తమ పౌరులకు అమెరికా అలర్ట్!


- పాకిస్థాన్‌కు వెళ్లాలనుకునే ప్రయాణికులకు అమెరికా ప్రభుత్వం హెచ్చరిక
- ఉగ్రవాదం, కిడ్నాపులు, నేరాల ముప్పు ఎక్కువగా ఉందంటూ లెవెల్ 3 అడ్వైజరీ
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులకు వెళ్లొద్దని లెవెల్ 4 హెచ్చరిక జారీ

- మిగతా 2లో...

## జగన్‌కు అధికారం
# సూట్ కాలేదు

- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు

- మిగతా 2లో...



## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి
# 11మంది సభ్యులతో రావాలి

- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- ఈ అంశంపై చర్చకు అసెంబ్లీకి రావాలని జగన్‌కు సవాల్
- నిబంధనలు సడలించి పాలు లేని నెయ్యిని కొనుగోలు చేశారని ఆరోపణ
- నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు, రసాయనాలు ఉన్నాయని వెల్లడి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

- మిగతా 2లో...





### దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని
## మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

- డ్యామ్‌ల భద్రతపై పార్లమెంటులో టీడీపీ ఎంపీల ప్రశ్న
- అత్యంత ప్రమాదకరస్థితిలో మేడిగడ్డ, లోయర్ ఖజురి, బొకారో డ్యామ్‌లు
- వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి శాఖ

- మిగతా 2లో...

## మగవారి అందాల గురించి మాట్లాడే
## జగన్ మాపై విమర్శలు చేయడమా?



- ఆడవేషంలో ఉన్న మగ కళాకారుడితో డాన్స్ చేస్తే జైల్లో పెడతారా అని జగన్‌పై మంత్రి సుభాష్ ఫైర్
- చీకటి గది నుంచి బయటకొచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని జగన్‌కు హితవు
- బడుగు వర్గాల నేతలను వాడు, వీడు అనడంపై తీవ్ర అభ్యంతరం
- వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలు మరింత ఘనంగా చేసి చూపిస్తామని సవాల్
- విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిదని సూచన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయ న దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారం భంలో భారత సైన్యాన్ని ఆధునీక రించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణా రావు, జూలై 16 1923న విజయ వాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మిం చారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారి గా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తిం చారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణీపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసా రు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్న రుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవ సారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 – 48లో జరిగిన భారత్–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకు లలో కృష్ణారావు ఒకరు. 1949 –51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్ లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహ రించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తా న్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసు కోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పత కంతో సత్కరించింది. 1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్య వస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978–79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనం తరం, పదోన్నతి పొందారు. 1979 – 81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాం డ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యు న్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణా రావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984–89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తిం చారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్ర వాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేం దుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.

గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

- మొదటి పేజి తరువాయి

కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.

ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. "4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు" అని దుయ్యబట్టారు.రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. "జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?

ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక కళాకారుడితో కలిసి తాను డాన్స్ చేస్తే జైల్లో వేస్తానని జగన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని, అసలు ఆయనకు ఆడ, మగ తేడా కూడా తెలియకపోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మగవారి అందాల గురించి మాట్లాడే జగన్, మంత్రులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు.బడుగు, బలహీన వర్గాల నాయకులను 'వాడు', 'వీడు' అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు.జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

# దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

తెలంగాణ రాష్ట్రంలోని మేడిగడ్డ డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉందని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. డ్యామ్‌ల భద్రతపై టీడీపీ ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో మేడిగడ్డతో పాటు దేశంలోని వివిధ ప్రాజెక్టులపై కీలక సమాధానం ఇచ్చింది. దేశంలో 50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని జల్‌శక్తి శాఖ తెలిపింది. గత సంవత్సరం వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యామ్‌లు తనిఖీ చేశామని కేంద్రం వెల్లడించింది. వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లు తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలలో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొంది. వాటిలో తెలంగాణలోని మేడిగడ్డ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. మేడిగడ్డ డ్యామ్‌కు సంబంధించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు జల్‌శక్తి శాఖ తెలిపింది.

# ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు.. హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- మొదటి పేజి తరువాయి

నిన్న ఉదయం విమాన ప్రమాదం జరిగింది. రన్ వే పైకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# మేమంతా ఒకే మాటపై ఉన్నాం

సీనియర్ కాంగ్రెస్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్.. పార్టీ నాయకత్వంతో తనకున్న విభేదాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. గురువారం నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైన అనంతరం, తామంతా ఒకే మాటపై ఉన్నామని స్పష్టం చేశారు. ఈ భేటీతో పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల చర్చకు ముగింపు పలికే ప్రయత్నం చేశారు. పార్లమెంట్ భవనంలోని ఖర్గే ఛాంబర్‌లో దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఉదయం 11:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో మొదట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. అయితే, చర్చలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన బయటకు వెళ్లిపోవడంతో ఖర్గే, రాహుల్, థరూర్ మధ్య ప్రైవేట్‌గా సంభాషణ కొనసాగింది. మధ్యాహ్నం 1:15 గంటలకు సమావేశం నుంచి బయటకు వచ్చిన థరూర్ ప్రశాంతంగా కనిపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, "మా మధ్య సమావేశం జరిగింది. చెప్పాలనుకున్నవన్నీ చెప్పాం. ఇప్పుడు మేమంతా ఒకే మాటపై ఉన్నాం" అని అన్నారు. అనంతరం సోషల్ మీడియాలో స్పందించిన ఆయన, ఈ చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని పేర్కొన్నారు. భారత ప్రజలకు సేవ చేసే క్రమంలో పార్టీ ముందుకు సాగుతున్నప్పుడు నాయకత్వం అంతా ఒకే తాటిపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ పనితీరుపై థరూర్ అసంతృప్తితో ఉన్నారంటూ ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటారా అని మీడియా ప్రశ్నించగా, థరూర్ సానుకూలంగా స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలో పార్టీకి కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. భేటీ తర్వాత, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా థరూర్ రెండుసార్లు ఐక్యత సందేశాన్ని వినిపిం చడంతో.. పార్టీలో నెలకొన్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...

- మొదటి పేజి తరువాయి

ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అతడు ఆదాయానికి మించి సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు.

శ్రీనివాసరావు గతంలో సుమారు 15 ఏళ్ల పాటు ఏసీబీ విభాగంలోనే హోంగార్డుగా పనిచేయడం గమనార్హం. ఆ సమయంలో ఏసీబీ చేపట్టే దాడుల రహస్య సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, అవినీతి అధికారులకు చేరవేసేవారని, అందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంతోనే గతంలో అతడిని ఏసీబీ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ చేశారు. అయినప్పటికీ, పాత పరిచయాలతో తన అక్రమ కార్యకలాపాలను కొనసాగించినట్లు తెలుస్తోంది.విజయనగరం, విశాఖపట్నం, గుర్ల మండలంలోని శ్రీనివాసరావు ఇళ్లు, కార్యాలయాలతో పాటు అతడి బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు విలాసవంతమైన భవనాలు, భూముల పత్రాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ అవినీతి వ్యవహారంలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

పాకిస్థాన్‌లో నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా, ఆ దేశానికి ప్రయాణాలు పెట్టుకోవద్దని అమెరికా తమ పౌరులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రవాదం, నేరాలు, అంతర్యుద్ధం, కిడ్నాపుల వంటి ప్రమాదాలు పొంచి ఉన్నందున పాకిస్థాన్ ప్రయాణ ప్రణాళికలను పునఃసమీక్షించుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సూచించింది. ఈ మేరకు గురువారం కొత్త ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేసింది. పాకిస్థాన్‌కు 'లెవెల్ 3' కేటగిరీ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది. లెవెల్ 3 అంటే అధిక ప్రమాదం ఉన్న ప్రాంతమని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అర్థం.ప్రధాన రవాణా కేంద్రాలు, మార్కెట్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, రైళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ భవనాలే లక్ష్యంగా దాడులు జరగవచ్చని అమెరికా విదేశాంగ శాఖ తన అడ్వైజరీలో వివరించింది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రావిన్స్, ఖైబర్ పఖ్తుంఖ్వా (కేపీ) ప్రావిన్స్, గతంలో కేంద్ర పాలిత గిరిజన ప్రాంతాలుగా (ఫాటా) ఉన్న ప్రదేశాలకు 'లెవెల్ 4' హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు, సాధారణ పౌరులే లక్ష్యంగా హత్యాయత్నాలు, కిడ్నాపులు సర్వసాధారణమని పేర్కొంది. పాకిస్థాన్ మూలాలున్న అమెరికన్ పౌరులకు కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుందని స్పష్టం చేసింది.బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలలో ఉగ్రవాదులు తరచూ దాడులకు పాల్పడుతున్నారని, కరాచీ, ఇస్లామాబాద్ వంటి ప్రధాన నగరాల్లోనూ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని అడ్వైజరీలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో అనుమతి లేకుండా నిరసనలు చేయడం చట్టవిరుద్ధమని, నిరసనలకు సమీపంలో ఉన్నా భద్రతా దళాల నిఘాకు

గురయ్యే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. గతంలో నిరసనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరులను నిర్బంధించినట్లు గుర్తు చేసింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం లేదా అధికారులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా నిర్బంధించే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలా ఉండగా, జనవరి 21 నుంచి 75 దేశాలకు చెందిన వలస వీసాల ప్రాసెసింగ్‌ను ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ జాబితాలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అమెరికా వీసా ఆంక్షలపై స్పందించిన పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం, ఈ నిలిపివేత తాత్కాలికమేనని ఆశిస్తున్నట్లు, త్వరలోనే సాధారణ ప్రాసెసింగ్ తిరిగి ప్రారంభమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొంది.

# జగన్‌కు కౌంటర్ ఇచ్చిన లేడీ గెటప్ శాంతిస్వరూప్...

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మహిళతో అశ్లీల నృత్యాలు చేశారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జబర్దస్త్ కళాకారుడు, 'లేడీ గెటప్' శాంతి స్వరూప్ తీవ్రంగా స్పందించారు. మంత్రి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది తానే అని, తానేమీ మహిళను కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక వీడియో విడుదల చేస్తూ, "లేడీకి, లేడీ గెటప్‌కి తేడా తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావు అంటూ మిమ్మల్ని సోషల్ మీడియా కామెంట్స్‌లో అడుగుతున్నారు. జగన్ గారూ, మీరంటే నాకు అభిమానం. మీ నేతలకు నేను తెలుసు కదా! మాట్లాడేటప్పుడు మీకు తెలియకపోతే కనీసం మీ వాళ్లనైనా అడిగి తెలుసుకోండి. అక్కడ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది నేనే... అమ్మాయి కాదు" అని పేర్కొన్నారు జనవరి 15న సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైపర్ ఆది టీమ్‌ను మంత్రి సుభాష్ పిలిచారని, అందులో భాగంగానే తాము ప్రదర్శన ఇచ్చామని వివరించారు. కళాకారుల కోరిక మేరకే మంత్రి వేదికపైకి వచ్చి రెండు స్టెప్పులు వేశారని, ఆయన తన వద్దకు వచ్చి డ్యాన్స్ చేయలేదని, తానే ఆయన వద్దకు వెళ్లి డ్యాన్స్ చేశానని తెలిపారు. అది రికార్డింగ్ డ్యాన్స్ కాదని, వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం అని శాంతి స్వరూప్ అన్నారు. "ప్రజలను ఎంటర్‌టైన్ చేయడానికి మంత్రి రెండు స్టెప్పులు వేస్తే, మీరు ఆయన్నీ, మమ్మల్నీ ఇబ్బంది పెడుతున్నారు. మీరు మాట్లాడిన వీడియో చూసి చాలా బాధ కలిగింది. ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడితే బాగుండేది" అని హితవు పలికారు.ఈ వివాదానికి ముందు, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ, కూటమి పాలనలో "ఆటవిక రాజ్యం" నడుస్తోందని, "అసలు మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా?" అనిపిస్తోందని విమర్శించారు.

# ఇంటర్ విద్యార్థులు ఇక సిద్ధం కండి..!

**గుమ్మలక్ష్మీపురం జనవరి 29. పెన్ పవర్.** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రాక్టికల్స్ కు సిద్ధం కండి.గుమ్మలక్ష్మీపురం జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు టి రవికుమార్.బుధవారం నాడు ఓ ప్రకటన ఇచ్చారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.జూనియర్ కళాశాలలో ఫిబ్రవరి 1 నుండి 5వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తామని. సమయం ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5.గంటల వరకు నిర్వహిస్తామని అలాగే ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు,ఒకేషనల్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తామని,కావున విద్యార్థి విద్యార్థులు గమనించి తమ యొక్క హాల్ టికెట్లను కళాశాలకు వచ్చి తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# శ్రీకాకుళం శ్రీను జీవితం ఒక అద్భుత ప్రేరణ!

- జానపద కళాకారుల పరిచయంతో కళాకారుడిగా మేల్కొలుపు
- రసమయి బాలకిషన్ గారి శిష్యరికంలో ప్రతిభకు పదును"
- నటన, దర్శకత్వం, గేయ రచన, కాస్ట్యూమ్ డిజైనింగ్, ఆర్ట్ డైరెక్షన్‌లో 3400కు పైగా ప్రాజెక్టులు
- క్యాస్టింగ్ డైరెక్టర్‌గా ఎంతోమందిని వెండితెరకు పరిచయం
- "స్వర్ణ బంగారు నంది అవార్డు" గ్రహీత.
- శ్రీను కథ కృషి మరియు పట్టుదలకు ఒక ఉదాహరణ!





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఇచ్చాపురం జనవరి 29 :** ఇచ్ఛాపురం మండలం బుడ్డెపుపేట గ్రామానికి చెందిన లెంక ఆనందరెడ్డి కుమారుడు లెంక శ్రీనివాస రేడ్డి సినిమాలపై ఆసక్తితో 2011లో తన ఉన్న ఊరును వదలి హైదరాబాద్ పయనమయ్యాడు. ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని నేడు టాలీవుడ్‌లో ఒక డైనమిక్ దర్శకుడిగా, ఉత్తమ గేయ రచయితగా స్థిరపడటమే కాకుండా "రుద్ర ది బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్" వారిచే "స్వర్ణ బంగారు నంది అవార్డు" అందుకుని నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు.



పదవ తరగతి వరకు చదివాక బాల్యంలోనే హైదరాబాదుకు చేరుకున్న శ్రీనుకి ఆరంభంలో బస్టాండే ఇల్లు కాగా.. అక్షరం ముక్క రాని వయసులో ఏం చెయ్యాలో తెలియక, సినీ పరిశ్రమలోకి ఎలా వెల్లాలో అర్థం కాకు చేతిలో చిల్లిగవ్వలేక ఆకలితో అలమటించిన రోజులెన్నో! గడిపిన ఆ సమయంలో వి.వి. కన్నా గారు అందించిన ప్రోత్సాహం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. కన్నా గారి కలయికతో జానపద కళాకారుల పరిచయం చేసాక శ్రీనులో ఉన్న కళాకారుడు మేల్కొని కళాక్షేత్రంలో రాటుదేలాడు. ఆతరువాత రసమయి బాలకిషన్ గారి శిష్యరికంలో 'ధూమ్ ధామ్' వేదికలపై జానపద పాటలకు ఊపిరి పోస్తూ తన ప్రతిభకు పదును పెట్టిన శ్రీనివాస రేడ్డి అక్కడి నుంచి వెండితెరపైకి అడుగుపెట్టి ఆతరువాత

కళారంగంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అక్కడ నుండి శ్రీకాకుళం శ్రీను తిరుగు చూడకుండా నటన, దర్శకత్వం, గేయ రచన, కాస్ట్యూమ్ డిజైనింగ్, ఆర్ట్ డైరెక్షన్ ఇలా అన్ని రంగాలలో రాణిస్తూ నేడు ఏకంగా 3400కు పైగా ప్రాజెక్టులలో తన సంతకాన్ని ముద్రించుకున్నాడు. శ్రీనివాసరేడ్డి క్యాస్టింగ్ డైరెక్టర్‌గా మారాక ఎంతోమందిని వెండితెరకు పరిచయం చేశాడు. నేడు స్టార్ హీరోయిన్లుగా వెలుగుతున్న కొందరి కెరీర్‌కు శ్రీనువాసరేడ్డే తొలి మెట్టు. శ్రీను నిరంతర కృషికి గుర్తింపుగాను జనవరి 25న "స్వర్ణ బంగారు నంది అవార్డు" వరించింది.

రుద్ర ది బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు సమీర్ గారి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆయన ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచింది.

"కృషి ఉంటే మనుషులు రుషులవుతారు" అనే మాటకి శ్రీకాకుళం శ్రీను ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాడు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా, కేవలం పట్టుదలతో తనేంటో నిరూపించుకున్న ఆయన ప్రస్థానం భావి తరాల కళాకారులకు ఒక గొప్ప పాఠంగా నిలుస్తోంది. శ్రీను భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలు అందుకోవాలని మనసారా ఆకాంక్షిద్దాం!.

# విశాఖలో జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు గ్రీన్ సిగ్నల్

- అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు
- తొలి విడతలో 481 మందికి అనుమతి
- జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 29:**జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలి స్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే దిశగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి విడ తలో కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 481 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. సత్తి బాబు, కన్వీనర్ మరియు సమాచార శాఖ ఉప సంచాలకులు కె. సదారావు సహా కమిటీ సభ్యు లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జీవో ఎంఎస్ నెం.84లో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతలు, అక్రిడిటేషన్ విధానంపై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి విశాఖపట్నం నగరాన్ని ప్రామాణికంగా తీసుకుని, గతంలో మాదిరిగానే పరిమితిని మించకుండా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు అదనంగా రెండు రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు.ఫ్రీలాన్స్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీ విషయంలో అనుభవాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, బైలైన్ క్లిప్పింగుల విషయంలో కొంత సడలింపు ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరగా, దీనిపై తగిన చర్యలు తీసు కుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్క్యు లేషన్ ఐదు వేలకుపైగా ఉన్న చిన్న తరహా పత్రికల అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలన్న అభిప్రాయాన్ని కమిటీ వ్యక్తం చేసింది.

సమావేశంలో కన్వీనర్ కె. సదారావు అజెండా అంశాలను కమిటీకి వివరించారు. తొలి విడ తలో భాగంగా జనవరి 22వ తేదీ వరకు ఆన్లై న్ ద్వారా మొత్తం 571 దరఖాస్తులు అందాయ ని తెలిపారు. వాటిలో 512 దరఖాస్తులను పరిశీలనకు ప్రతిపాదించగా, 481 దరఖాస్తులకు కమిటీ ఆమోదం లభించింది. ఇందులో ప్రింట్ మీడియా నుంచి 287, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 194 దరఖాస్తులు అర్హత సాధించాయి. వివిధ కారణాల వల్ల 31 దరఖాస్తులు పెండిం గ్‌లో ఉన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు చేస్తామని స్పష్టం చే శారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అం శాలను సమాచార శాఖ డైరెక్టర్ దృష్టికి, రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ దృష్టికి తీసుకె ళ్లాలని కన్వీనర్‌ను ఆదేశించారు.పూర్తిస్థాయి జర్నలిస్టులు కానివారికి అక్రిడిటేషన్ల జారీపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు, లాయర్లు, ఉపాధ్యా యులుగా పనిచేస్తూ అక్రిడిటేషన్ పొందినట్ల యితే వారి వివరాలు తెలియజేస్తే, నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ నిలిపివేస్తామని హెచ్చరిం చారు. అలాగే పోలీసు కేసులు నమోదై ఉన్న జర్నలిస్టుల



విషయంలో కూడా నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తల్లి జన్మదినోత్సవం సందర్భంగా జిరాఫీల దత్తత





విశాఖలో పవన్ కళ్యాణ్ పర్యటన



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 29 :**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీపర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను పరిశీలించారు. జంతు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలను ప్రత్యక్షంగా సమీక్షించారు.

తల్లి అంజనా దేవి జన్మదినోత్సవం సందర్భం గా జూ పార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదిపా టు దత్తత తీసుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ రెండు జిరాఫీల సంరక్షణకు అయ్యే మొత్తం వ్యయాన్ని ఏడాదిపాటు తానే భరిస్తానని వెల్లడించారు. జంతు సంరక్షణకు కార్పొరేట్ సంస్థలు కూడా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపుని చ్చారు.జూ పార్క్‌లో నూతనంగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ఆయన ప్రారంభిం చారు. అనంతరం జూ పార్క్‌లోని నీటి ఏనుగు లు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్లను సందర్శించి, వాటికి అందించే ఆహారం, జంతువుల పేర్లు తదితర వివరాలను జూ క్యూరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఏనుగులు, జిరాఫీల శాలలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి స్వయంగా వాటికి ఆహారం అందించారు. ఈ సందర్భంగా జూ నిబంధనల ను పూర్తిగా పాటిస్తూ జంతు శాలల్లోకి వెళ్లడం విశేషం.అనంతరం కంబాలకొండ ఎకో పార్క్‌ను సందర్శించిన పవన్ కళ్యాణ్ నగర వనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఎకో పార్క్‌లో నిర్మించిన చెక్క వంతెనపై కనోపీ వాక్ నిర్వ హించి, మార్గమధ్యంలో ఉన్న వివిధ మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.

# బాల కార్మిక నిర్మూలన మనందరి బాధ్యత

**–జిల్లా కలెక్టర్ డా: ఎన్. ప్రభాకర రెడ్డి.**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. జనవరి 29:** బాల కార్మిక నిర్మూలన మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల కార్మిక నిర్మలన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికత్వం ఒక సామాజిక వ్యాధి వంటిదని, దీని నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పిల్లలు పాఠశాలలో ఉండాలని – పనిలో కాదని పేర్కొన్నారు.
ప్రభుత్వం తీసుకొచ్చిన బాల కార్మిక నియంత్రణ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని అన్నారు. బాల కార్మికులను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కమిటీ సభ్యులు షాప్‌లు, హోటళ్లపై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ పోలీస్ స్టేషన్ ఆవరణలో బాల కార్మికుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపి, వారిలో చదువు పట్ల ఆసక్తి పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనీషా రెడ్డి, బాల కార్మిక నిర్మలన శాఖ ఎసిఎల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి బాలల సంరక్షణ సంస్థ తనికి కన్వీనర్ ఓ. వి. ఎల్. సత్యనారాయణ రావు

- జిల్లా బాలల సంక్షేమ అధికారి- టి. సద్దు






**పాడేరు, పెన్ పవర్, జనవరి 29:**బాలల సంరక్షణ కేంద్రాలు నడుపుతున్న సంస్థలకు మరియు వ్యక్తులకు తెలియజేయునదేమనగా జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 మరియు సవరించబడిన చట్టం 2021 లోని సెక్షన్ 41 ప్రకారం మరియు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) నిబంధనలు 2016 మరియు సవరించబడిన నిబంధనలు 2022 లోని నిబంధన 21 ప్రకారం, 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కొరకు మరియు 'చట్టంతో విభేదించబడిన పిల్లల' కొరకు, పూర్తిగా కానీ, పాక్షికంగా గాని, ప్రభుత్వం చేతగాని, ప్రభుత్వేతర సంస్థల చేతగాని, కేంద్ర ప్రభుత్వం నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడం ద్వారా కానీ, ప్రభుత్వ నిధులు లేకుండా కానీ, నడుపబడుతున్న బాలసంరక్షణ కేంద్రాలన్నీ, ఇతర ఏదైనా చట్టం క్రింద లైసెన్సు తీసుకున్నప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా సంచాలకులు, బాలల సంక్షేమము మరియు సంస్కరణల సేవల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తెలియజేసినారు.

బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ కొరకు అనేక బాలల సంరక్షణ కేంద్రాలను నడుపుతున్న స్వచ్ఛంద సంస్థలు యజమానులు సంచాలకులు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు వీధి బాలల సంక్షేమశాఖ, విజయవాడ, కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కొరకు అభ్యర్థించడమైనది.

ధాని ఆధారంగా సంచాలకులు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమశాఖ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ వారు మేమో నెం. ౹ా2/333962/2015 ఖ 23.01.2026 ద్వారా రిజిస్ట్రేషన్ల కొరకు జిల్లా బాలల సంరక్షణ అధికారి మరియు కన్వీనర్లును నియమించడం జరిగింది.కనుక బాలల సంరక్షణ కేంద్రాలుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్నవారు నిర్దేశించబడిన ప్రొఫార్మా లో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్ని డాక్యుమెంట్స్, చెక్ లిస్ట్ జతచేసిన దరఖాస్తును తేదీ.13.02.2026 లోగా మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి కార్యాలయం కుమ్మరిపుట్టు, కలెక్టర్ ఆఫీసు రోడ్డు, ఏ. పి. టి. డబ్లు. ర్. స్కూల్ (బాలికలు) ఎదురుగా, పాడేరు, అల్లూరి సీతారామారాజు జిల్లా కు పంపవలెనని కోరడమైనది. దరఖాస్తులను ఒక్కింటికి అక్షరాల రూ.750/– లు సంచాలకులు, బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమశాఖ, విజయవాడ వారి పేరున డి.డి ని తీసి అప్లికేషన్ తో జతపరిచి స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ (లేదా) నేరుగా సమర్పించవచ్చని సూచించారు.

తదుపరి సమాచారం కావలసిన యెడల, పాడేరు, అల్లూరి సీతారామారాజు జిల్లాకు సంబంధించి, జిల్లా బాలల సంరక్షణ అధికారి కార్యాలయం ను సంప్రధించండి, కుమ్మరిపుట్టు, కలెక్టర్ ఆఫీసు రోడ్డు, ఏ.పి.టి. డబ్లు. 'ర్. స్కూల్ ఎదురుగా, పాడేరు, (బాలికలు) అల్లూరి 8919156124,8919156205,8897409848 ఈ నెంబర్లకు సంప్రదించగలరు.

## ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**బిమిలి, పెన్ పవర్, జనవరి 29. :**ఆనందపురం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆనందపురం ప్రెస్ క్లబ్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావే శంలో వివిధ పదవులకు జర్నలిస్టులను ఏకాభి ప్రాయంతో ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షు డిగా డబ్బీరు విజయ్ కుమార్ (ఆంధ్రప్రభ)ను ఎన్నుకోగా, గౌరవ అధ్యక్షుడిగా మహంతి శివాజీ (వార్త) బాధ్యతలు స్వీకరించారు.

క్రమశిక్షణ కమిటీ కన్వీనర్‌గా రెడ్డి విజయ లక్ష్మయ్య (ఆంధ్రజ్యోతి)ను నియమించారు.

గౌరవ సలహాదారుడిగా గండేటి రవి కిషోర్ వ్యవహరించనున్నారు.ప్రధాన కార్యదర్శిగా దొంతల చిన్న శ్రీను (ప్రజాశక్తి),కోశాధికారిగా రౌతు నాగరాజు (విశాలాంధ్ర) ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా బంటుపల్లి జగన్ (ఆంధ్ర పదం), ఎరుకొండ అప్పల రాజు (సూర్య) బాధ్యతలు చేపట్టారు.అలాగేఆర్గనైజింగ్ సెక్రటరీగా చందక శంకర్ (లీడర్), కార్య దర్శిగా దళాయి శివ (ఓఎస్‌జీ న్యూస్), సహాయ కార్యదర్శిగా గురువులు (వైజాగ్ ఎక్స్‌ప్రెస్) ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా

రెడ్డి విజయ రామయ్య, పాండ్రంకి ప్రసాద్, మతికాన నారాయణరావు, తమ్మిన వెంక టరమణ, తుర్పాటి నరసింహమూర్తి, ఆకు ల త్రిమూర్తులు, బంక శంకర్రావు, ముడసల శ్రీను, ఉప్పాడ నవీన్, వెన్నీ అప్పల రాజు లను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులను జర్నలిస్టులు అభినంది స్తూ, ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టుల సమస్యల పరి ష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఏజెన్సీ ఆదివాసీ లకు నూరు శాతం రిజర్వేషన్ హామీ అమలు పై సీఎం స్పష్టత ఇవ్వాలి.

- బడ్జెట్ సమావేశాలలోపు స్పష్టత ఇవ్వాలి స్పందించకుంటే చలో అసెంబ్లీ నిర్వహిస్తాం.
- ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ స్పష్టం చేయడం జరిగింది.
- ఐటిడిఎ వద్ద ఆదివాసీ డీఎస్సీ అభ్యర్థుల 24 గంటల నిరసన దీక్ష విరమణలి
- దీక్ష నిమ్మరసం ఇచ్చి విరావింపజేసిన ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ సలహాదారులు పల్లుల ప్రసాద్ రావు మాస్టారు. వండలం కొండబాబు మాస్టారు.



**పాడేరు, పెన్ పవర్, జనవరి 29:** జిఒ–3 రిజర్వేషన్ అమలు, స్పెషల్ ఖుజ పై సిఎం చంద్రబాబు నాయుడు హామీని అమలు పై స్పష్టత ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఆదివాసి నిరుద్యోగులు సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

. ఆదివాసీలకు చెందిన షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ పాడేరు జిల్లా కేంద్రం లో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట 24 గంటల నిరసన దీక్ష ను విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 100% ఉద్యోగ రిజర్వేషన్ తక్షణమే అమలు పై ఆర్డినెన్స్ జారీ చేయాలని, 2026 మెగా ఖుజ లో ఆదివాసీ నిరుద్యోగులకు టీచర్స్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఐదవ షెడ్యూల్డ్ పేరా 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వరకు రాష్టంలో ఆర్డినెన్సు అమలు చేయాలని, ప్రభుత్వంనికి విజ్ఞప్తి చేశారు. 22 ఏప్రిల్ 2020లో ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ జిఒ–3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఆదివాసీలు జిఒ– 3 రిజర్వేషన్ కాపాడాలని, గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్సి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులు, విజ్ఞప్తులు, నిరసనలు, ఆందోళనలు చేసిన ప్రభుత్వం హామీలకే పరిమితమైంది ఈరోజు అరకు వేలి చలి ఉత్సవాలకు రావలసిన ముఖ్యమంత్రి గారు అనివార్య కారణాల వలన సీఎం ప్రకటన రద్దు కావడం వలన ఫిబ్రవరి 11 నుండి మార్చి 12 వరకు జరుగు అసెంబ్లీ సమావేశాలు లోపు ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగా రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకుని వచ్చి లేదా ప్రత్యామ్నాయ జీవో విడుదల చెయ్యకపోతే ఆదివాసీ నిరుద్యోగుల సంఘం తరపున చలోఅసెంబ్లీ నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మానపడాల్ ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు భాను డిపి శంకర్, భాను సిహెచ్ రావు, రాజం నాయుడు, దిలీప్ , సురేష్, రాజేంద్రప్రసాద్, స్వాతి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ధన్యవాదాలు..
సాగిన ధర్మన్న పడాల్
ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్
పాడేరు.

## కడుతులలో ఓం జైగో సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షురాలు, టిడిపి నేతలు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 29.**మండలంలో గల పనసపుట్టు పంచాయితీ, కడుతుల గ్రామంలో ఓం జై గో ఉత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, కార్యదర్శి కొంతేరి జగత్ రాయి, పిఎసిఎస్ చైర్మన్ సామల బాబుజి, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ మాజీ సెక్రెటరీ పాంగీ శాస్త్రి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ.. కడుతులలో ఓం జైగో ఉత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని, యువత క్రీడలో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల యువతకు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, ఆనందంతోపాటు శారీరక దృఢత్వం అందిస్తుందన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెచ్చే అవకాశం ఉందన్నారు. వ్యక్తుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ తత్వం కలిగి ఉండాలని, కూటమి ప్రభుత్వం పల్లె స్థాయి నుంచి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి క్రీడా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. టోర్నమెంట్లో ఎటువంటి గొడవలు, అనార్థాలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోటీలు నిర్వహించాలని సూచించారు. యువత క్రీడల్లో రాణించడంతో పాటు క్రమశిక్షణ అలవర్చుకొని, తద్వారా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్లు కావలసిన కొంత క్రీడ సామాగ్రిని కూటమి నేతలు అందించారు. కాగా టోర్నమెంట్ లో మొత్తం 24 జట్లు పాల్గొన్ననునగా, 15 రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు నీలకంఠం పాత్రో, పార్టీ కోశాధికారి జగదీష్, తెలుగు రైతు అధ్యక్షులు కీముడు ఉర్ధోబ్, నాయకులు గణపతి, రామారావు, సుబ్రమణ్యం నూకరాజు, నాగేష్, లోక్కిరం, గ్రామ పెద్దలు కొమ్ములు, కృష్ణ, రత్న, చిన్న, గోవింద్, రాంబాబు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొరకు పరామర్శ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, చింతపల్లి ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొరకు ప్రమాదవశాత్తు చేతికి గాయమైంది.ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.
ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు గబులంగి గణేష్, సాగిన బ్రహ్మాజీ పడాల్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శరభన్నదొర త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుగ్గా పాల్గొనాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు అరుకువేలిలో నిర్వహిస్తున్న

- అరుకు చలి ఉత్సవాలు సందర్భంగా తేది 29.01.2026. నుండి 01.02.2026 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గన్నెల మరియు మాడగడ వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్న
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం మరియు ట్రైబల్ మ్యూజియం ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నదని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ గారు తెలియజేశారు.





**అనంత గిరి, అరకులోయ పెన్ పవర్ జనవరి29.** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ అరుకువేలి లో ఈరోజు ఉత్సవాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పరిశీలించడం జరిగింది. ఉత్సవాలు నిర్వహించు 4 రోజుల పాటు 3 షిఫ్టులు రోస్టర్ విధానం వారిగా వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అన్నిరకాల వ్యాధులకు సరిపడా అత్యవసర మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా వైద్యాధికారులు.చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర కేసులు, కలుషిత ఆహారం తీసుకున్న వారు, డయేరియా కేసులను తక్షణ వైద్యం అందించుటకై సమీప ప్రాంతీయ ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని అన్నారు.
ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు.హాజరయ్యే అవకాశం ఉన్నందున రెవిన్యూ, పంచాయితీ మరియు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన ముందస్తు చర్యలుగా అన్ని నీటి కుండీలలో క్లోరినేషన్ చేయించాలని, హోటల్స్ లో కాచి చల్లార్చిన లేదా క్లోరినేషన్ చేసిన నీటిని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు పరిశీలిస్తూ పక్కగా శానిటేషన్ జరిపించాలని అన్నారు. హోటల్స్, టిఫిన్ సెంటర్స్, తినుబండరాల దుకాణంలో నిలువ ఆహారం లేకుండా చూడాలని, ఉత్సవాలు ముగిసే.వరకు గుర్తించిన ప్రాంతాలలో అంబులెన్స్ లను అప్రమత్తంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులు మినహాయించి సెలవులను మంజూరు చేయరాదని వైద్యాధికారులకు మరియు వైద్య సిబ్బందికి ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ గారు, పి.హెచ్.సి గన్నెల మరియు మడగడ వైద్యాధికారులు డా. ఎస్ ఉదయ్ కుమార్, డా ఎస్. వసంత, డా జె కనికి నాయుడు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పం: మంత్రి కందుల దుర్గేష్





- అట్టహాసంగా ప్రారంభమైన 'అరకు ఉత్సవ్-2026'.. పాల్గొన్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- అరకు ఉత్సవ్ లో కళాకారులను ఘనంగా సన్మానించిన మంత్రులు కందుల దుర్గేష్, గుమ్మిడి సంధ్యారాణి
- లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటుకు శంకుస్థాపన
- రూ. 29.88 కోట్లతో అంతర్జాతీయ స్థాయికి బొర్రా గుహల అభివృద్ధి, అరకులో రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్ ఆధునీకరణ చేస్తున్నామని వెల్లడి
- ప్రతి ఇంట్లో ఒకరికి పర్యాటక ఉపాధి కల్పించడమే ధ్యేయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- రేపు అరకు ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని వెల్లడి
- తమిళ్ లో ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించిన మంత్రి దుర్గేష్

**అనంత గిరి, అరకు లోయ, పెన్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ 'అరకు ఉత్సవ్-2026' ను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, స్థానిక కళాకారులను మంత్రులు సన్మానించారు. రాబోయే పదేళ్లలో "ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు.అరకు ఉత్సవ్ మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నానని తెలిపారు.

ఈ సందర్భంగా అరకు ఉత్సవ్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు మంత్రి దుర్గేష్ తమిళ్ లో ప్రత్యేక అభినందనలు తెలిపి ఆశ్చర్యపరిచారు. అరకును ఆంధ్రా ఊటీ అంటారు.. తమిళనాడు ఊటిని ఆంధ్రా అరకు అనేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. అరకులో అందాలు, సోయగాలు, లోయలు, చల్లని గాలులు, వృక్ష సంపద మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. పర్యాటకుడు ఒక్కరోజు అరకులో ఉండగలిగితే పూర్తిగా ఆనందంలోకి వెళ్తారని నమ్ముతున్నామన్నారు. విశాఖ ఉత్సవ్ లో అరకు ఉత్సవ్ కు అంతర్భాగమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర మాజీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలకు వెళ్లాల్సి రావడంతో నేటి కార్యక్రమానికి హాజరుకాలేదని, త్వరలోనే వారు అరకు సందర్శిస్తారని మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే, రేపు (శుక్రవారం) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నారని, అటవీశాఖ ద్వారా సంపూర్ణ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద సీ (సముద్రం - విశాఖ), సన్ (సూర్యుడు - అనకాపల్లి), స్కై (ఆకాశం - అరకు) పండుగగా ఈ ఉత్సవాలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి పేరు మీద ఉన్న ఈ జిల్లా, పర్యాటక రంగంలో ఏఎస్ఆర్ అంటే అడ్వెంచర్, సస్టెయినబుల్, రెస్పాన్సిబుల్ (సాహస, స్థిరమైన మరియు బాధ్యతాయుత పర్యాటకం) పర్యాటకానికి నిదర్శనమని అభివర్ణించారు. "జల్-జంగిల్-జమీన్" (నీరు-అడవి-భూమి) స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇప్పటి వరకు స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ తదితర స్కీమ్ ల ద్వారా దాదాపు 450 కోట్ల నిధులు తీసుకొచ్చి పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్ అభివృద్ధి, నాగార్జున సాగర్, అహోబిలం, అరకు, అన్నవరం తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం ద్వారా రూ. 29.88 కోట్లతో బొర్రా గుహలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రకటించారు. అందులో భాగంగా అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. హరిత రిసార్ట్స్ ఆధునీకరణకు రూ. 42.30 కోట్లు వెచ్చిస్తున్నామని, అరకు, మయూరి, తైడ జంగిల్ బెల్స్‌లో గదుల సంఖ్యను భారీగా పెంచామని తెలిపారు. మారేడుమిల్లి క్లస్టర్‌లోని 5 గ్రామాల్లో 33 గిరిజన హోమ్‌స్టేల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.. తద్వారా ఎకో టూరిజం అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల జీవన ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. లంబసింగిలో రూ. 6.50 కోట్లతో రాష్ట్రంలోనే తొలిసారిగా 15 జియోడెసిక్ టెంట్లతో కూడిన 'టెంట్ సిటీ'ని, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ.5 కోట్లతో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా అరకు పైనరీ, చింతపల్లి కాఫీ ఎస్టేట్, ముంచింగిపట్టు, మారేడుమిల్లి, గాంధీ నగర్ రిజర్వాయర్ వంటి ప్రాంతాల్లో రోడ్డు ఆధారిత గ్రామీణ పర్యాటకం కోసం క్యారవాన్ మరియు క్యాంపింగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా క్యారవాన్ బస్సుల తీరును వివరించారు. పీఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ద్వారా రూ.1.23 కోట్లతో గిరిజన హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే ఏటికొప్పాక వారసత్వాన్ని చాటేలా రూ. 3 కోట్లతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అరకు, పాడేరు, లంబసింగిలలో 60 హోమ్ స్టేలను గుర్తించామని తెలిపారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి, గిరిజన రైతులకు లాభం చేకూర్చేలా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆదివాసీలకు ఉపాధి కల్పన చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పన చేపట్టామన్నారు.

ఈ సందర్భంగా పర్యాటక ఉత్సవాల తీరుపై విమర్శలు చేస్తోన్న విపక్ష పార్టీని మంత్రి దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన గండికోట, విజయవాడ, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్ తదితర ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తున్నారంటే అది కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న సంతృప్తి అన్నారు. 2019-24 వరకు పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనమైందని, కనీసం పర్యాటక ఉత్సవాలను కూడా గత ప్రభుత్వం నిర్వహించకుండా విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యమైందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పండుగ వాతావరణం నెలకొందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. గతంలో పర్యాటకం అంటే విలాసవంతమైన హోటళ్లు, రిసార్టులకే పరిమితం అనే భావన ఉండేది. కానీ, నేటి పర్యాటకులు 'అథెంటిక్' (సహజమైన) అనుభూతిని కోరుకుంటున్న నేపథ్యంలో మారుతున్న ధోరణిని అందిపుచ్చుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు నూతన పర్యాటక విధానం 20242029 రూపొందించబడిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలను వివరించారు. ప్రజల కోసం సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్రంలు పనిచేస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఆదివాసీల నృత్యాలు సహా అంతరించిపోతున్న సాంస్కృతిక కార్యక్రమాలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కళా సాంస్కృతిక వైభవం నీరుగారిందని విమర్శించారు. విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం, స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం మేం సాధించిన అతిపెద్ద విజయమని తెలిపారు. ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యాటకులకు 'సరికొత్త చిరునామా'గా మారుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.








02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## గాజువాక విచ్చేసిన జగన్నాథ్ చిత్రం దర్శకుడు సంతోష్



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 29 :**బర్త్ ఫిలిం ఫ్యాక్టరీ లో నిర్మించిన జగన్నాథ్ అనే చిత్రం లో రాయలసీమ భరత్ కథానాయకుడుగా నటించిన చిత్రం జగన్నాథ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో చిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు సంతోష్ తన చిత్రాన్ని తన సొంత ఊరైన బొబ్బిలిలో చూడట్టానికి హైదరాబాద్ నుంచి వెళ్తున్నారు మార్గమధ్యలో వీలైతే ప్రేమిద్దాం వలస చిత్రం ఫేమ్ తులసి రామ్ ఈ చిత్రంలో ప్రత్యేక పాత్రలో ఆకర్షించబోతున్నారు. ఆయన ఆహ్వానం మేరకు దర్శకుడు సంతోషం గాజువాకలో బ్రేక్ జర్నీ తీసుకొని తులసీరామ్ ఇంటికి విచ్చేశారు, దుసాలువతో సన్మానించారు . గాజువాక నియోజకవర్గం తరఫున ఆయనకి ప్రత్యేక శుభాకాంక్షలు ఆల్ ది బెస్ట్ చెప్పారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ నూతన దర్శకులని ప్రజలందరూ ఆదరించాలని సినీ పెద్దలు ఆశీస్సులు తో చిత్రం నేడు విజయవంతంగా రిలీజ్ కాబోతుందని త్వరలోనే మరో చిత్రం మీడియా ముందు ప్రకటిస్తానని తెలియజేశారు మీ అందరి ఆశీస్సులు చిత్రం పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు .

## సీలేరు క్యాంపు సమస్యలపై టీఎన్టీయూసీ శ్రేణులు అధికారులకు వినతి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 29**:సీలేరు క్యాంపులో నెలకొన్న సమస్యలపై చొరవ తీసుకోవాలని తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం (టీఎన్టీయూసీ) సభ్యులు ఏపీ జెన్‌కో ఎస్ఈ జాకీర్ హుస్సేన్, ఈఈ బాలసుబ్రహ్మణ్యం ను కోరారు. రీజినల్ ప్రెసిడెంట్ త్రినాథరావు ఆధ్వర్యంలో టీఎన్టీయూసీ సభ్యులు ఈ మేరకు ఎస్ఈ, ఈఈలతో సమావేశమై క్యాంపులో ఏర్పడిన సమస్యలను వివరించారు. సమావేశంలో ముఖ్యంగా పారిశుద్ధ్యం, కోతుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై అధికారులు సానుకూలంగా స్పందించారని, సంబంధిత సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే, యూనియన్ క్యాలెండర్, డైరీలను కూడా ఎస్ఈ, ఈఈలకి అందజేసినట్లు త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకుడు వరప్రసాద్, బ్రాంచి అధ్యక్షుడు, కార్యదర్శులు అప్పారావు, కృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 29:** గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గూడెం కొత్త వీధి మండలంలో ఉపాధి అవకాశాల కల్పన కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులను నియమించారు.వివరాలు ఇలా ఉన్నాయి.వంతల డేవిడ్ (ఏఐపిఓ ) జీకే వీధి (మొబైల్: 6305848163),బి.హెచ్.వి. రమణబాబు (ఎంపీడీఓ) జీకే వీధి (మొబైల్: 9052741584) పరిశ్రమల శాఖ ద్వారా ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) పథకం కింద సబ్సిడీతో పరిశ్రమ యూనిట్లు స్థాపించి కొనసాగించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఏఐపీఓ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కావున గూడెం కొత్త వీధి మండల పరిధిలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి.హెచ్.వి.రమణబాబు తెలిపారు.



## పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేస్తాం:-ఎమ్మెల్యే పల్లా





**గాజువాక:పెన్ పవర్ ,జనవరి 29** నియోజకవర్గ పరిధిలో పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 71 వ వార్డు,సుందరయ్య కోలనీ వద్ద రూ.1.57 కోట్లతో చేపట్టనున్న రోడ్లు,కాలువల నిర్మాణానికి కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది కాగితాలకే పరిమితం అయ్యిందని ఆరోపించారు.కూటమి అధికారంలోకి వచ్చాక అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు.నిధుల కేటాయింపులో ఎక్కడా వివక్ష లేకుండా అన్ని వార్డులను అభివృద్ధి పనుల ద్వారా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ప్రజల అవసరాలైన తాగునీరు,విద్యుత్,వీధి రోడ్లు,కాలువలు,కల్వర్టులతో పాటు గెడ్డలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,తెదేపా నేతలు పప్పు రాజారావు,శంకరరావు,రొంగలి లక్ష్మినాయుడు,,నక్కా రాజారావు,ప్రతాపరావు శ్రీనివాసరావు,పెతకంశెట్టి జగన్,జనసేన నాయకులు కరణం కనకారావు,గుంట సూర్య నారాయణ,ఆర్పీలు,కూటమి కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 87వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జనవరి 29**
పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో మంచినీటి శుద్ధి కర్మగారంలో శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పాల్గొన్నారు . సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న 12 ఎమ్ ఎల్ డి మంచినీటి శుద్ధి కర్మకారంలో మరమ్మత్తుల కొరకు 24లక్షల 80వేల రూపాయల నిధులు మంజూరు చేయించమని సంబంధిత కాంట్రాక్టు కలిసి పనులు పట్ల నాణ్యత తగ్గకుండా త్వరగా పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు సిరసపల్లి కనకరాజు, టీడీపీ వార్డ్ సెక్రటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు, ఆనంద్ కుమార్, బొడ్డా సన్యాసి, జనసేన నాయకులు కర్రి నరసింగరావు,దాలయ్య, ఏటియన్ మూర్తి, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, సుందర్ సునీల్, ఆదినారాయణ, సింహాద్రి, వెంకటేశ్వర్లు, నాయుడు, సచివాలయం సిబ్బంది, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో కల్తీ నీకు కారణమైన ద్రోహులను కఠినంగా శిక్షించాలి-పల్లా



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 29 :**హిందూవుల మనోభావాలతో చలగాటం ఆడిన గత వైసీపీ ప్రభుత్వం తిరుమలలో జరిగిన కల్తీ నెయ్యికి కారణమై ద్రోహులను కఠినంగా శిక్షించాలని 73వ వార్డు పరిధి ఉడా కోలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హిందూవుల పైన, హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరగడమే కాకుండా ప్రపంచంలో ఉన్న హిందూవుల అందరి మనోభావాలను కించపరిచేలా కోట్లాది భక్తుల నమ్మకం అయిన తిరుమల లడ్డు ను ఉద్దేశపూర్వకంగానే 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి తో సుమారు 20కోట్ల లడ్డులు తయారు చేసిన అప్పటి పాలక మండలి సభ్యులను మరియు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని, హిందూవుల అందరి తరుపున ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించడం జరిగిందన్నారు. నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, రౌతు శ్రీను, బోండా జగన్నాధం, మాజీ కార్పొరేటర్ ఎండి రఫీ , పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 112 కాల్ తో తక్షణ స్పందించి మహిళ ప్రాణం కాపాడిన పోలీసులు

- **బాధిత మహిళతో నిరంతరం మాట్లాడుతూ, సాంకేతిక సమాచార ఆధారంగా గుర్తింపు**
- **పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం. జనవరి 29 :**డయల్ 112 కాల్‌కు జిల్లా పోలీసులు తక్షణ స్పందన చూపి ఓ మహిళ ప్రాణాన్ని కాపాడిన ఘటన శ్రీకాకుళం జిల్లాలో ప్రశంసలను పొందుతోంది.

పూర్తి వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలానికి చెందిన ఒక మహిళ ఈ రోజు ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసింది. ఈ సమాచారంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర సేవల నంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించారు.

112 కంట్రోల్ రూమ్ సిబ్బంది వెంటనే పోలాకి పోలీసులకు సమాచారం అందించగా, పోలాకి ఎస్ఐ రంజిత్ కుమార్ తక్షణమే స్పందించి ఆమెతో నిరంతరం మాట్లాడుతూ, సాంకేతిక సమాచారం ఆధారంగా సదరు మహిళ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి, ఆమె ఆముదాలవలస పరిసర ప్రాంతంలో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, వెంటనే సమాచారాన్ని ఆముదాలవలస లోకల్ పోలీసులతో పాటు జీఆర్‌పి పోలీసులకు ఇవ్వగా సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకొని సదరు మహిళను సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు.

అయితే సదరు మహిళ మానసిక అస్వస్థత కారణంగా ఈ విధంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు.

112 సిబ్బంది, పోలాకి పోలీసులు, ఆముదాలవలస లోకల్ పోలీసులు మరియు జీఆర్‌పి పోలీసుల సమన్వయంతో సమయస్ఫూర్తిగా చేపట్టిన చర్యల వల్ల ఒక ప్రాణం కాపాడబడిందని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత పోలీసు సిబ్బందిని అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

## నాతవరం లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ........





- **పాల్గొన్న నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న ఎన్ ఎస్ జి దొరబాబు....**
- **నర్సీపట్నం జనసేన పార్టీ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య....**
- **సీనియర్ నాయకులు అద్దేపల్లి గణేష్.......**

**నాతవరం,పెన్ పవర్ (జనవరి 29):** మండల కేంద్రమైన నాతవరం ఎస్సీ కాలనీలో బద్రి,చిన్నరాజు ఏర్పాటుచేసిన జనసేన జెండా దిమ్మను గురువారం నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న చీ+ దొరబాబు దొరబాబు,నర్సీపట్నం మున్సిపాలిటీ జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య,సీనియర్ నాయకులు అద్దేపల్లి గణేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ గా ఉండడమే కాకుండా, రాజకీయంగా మన రాష్ట్రంలోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా పొలిటికల్ స్టార్ గా నిల్చారని వారు అన్నారు .గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతము లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఏదైతే నాతవరం గ్రామంలో జెండా దిమ్మను ఆవిష్కరించారో అదే స్ఫూర్తితో మండలంలో గల అన్ని పంచాయతీలలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన,ఇబ్బందులు కలిగిన జనసేన పార్టీ అండగా ఉంటుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు బైన మురళి,గొంప కృష్ణ కుమార్,లంక సతీష్,రెడ్డి నాయుడు,ఈరుదు బద్రి,చినరాజు,గొంప ప్రసాద్, తమరణ సాయి, బల్ల అశోక్, వీర మహిళలు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- **కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు & ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.**




**గుమ్మలక్ష్మీపురం జనవరి 29 పెన్ పవర్.**కల్తీ నెయ్యి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే అన్నారు.మండల కేంద్రంలో గల కైలాసనాథ ఆలయ ప్రాంగణంలో గురువారం నాడు ప్రభుత్వ విప్&కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదం తయారీలో 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ స్పష్టంచేసిందని ఈ కల్తీ నెయ్యి కారణంగా సుమారు 20 కోట్ల లడ్డు ప్రసాదాలు కలుషితమయింది,ఇది కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఎమ్మెల్యే విమర్శించారు.లడ్డులో వాడినది నెయ్యి కాదని,పామాయిల్,రసాయనాలు,జంతువుల కొవ్వుతో తయారు చేసిన సింథటిక్ ఘీ అని ఆమె ఆరోపించారు.ఈ కల్తీ నెయ్యి కేసులో వైసీపీ పెద్దలు251కోట్ల రూపాయలను అక్రమంగా తమ జేబులు నింపుకొన్నారని ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు.ఇలాంటి ఘోరానికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కల్తీ నెయ్యి ఘటనకు నిరసనగా కైలాసనాథ ఆలయ ప్రాంగణాన్ని నీటితో కడిగి శుద్ధి చేశారు.పవిత్రమైన దేవాలయాలు,ప్రసాదాలను కలుషితం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ పత్రికా సమావేశంలో నియోజకవర్గ మండల పార్టీ ప్రెసిడెంట్లు గ్రంథాలయ చైర్మన్ డొంకాడ రామకృష్ణ,ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి,నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడాపుట్టులో పేదలకు దుప్పట్లు పంపిణీ



- **50 మంది నీరు పేద ప్రజలకు చలి దుప్పట్లు పంపిణీ చేసిన ఆదినారాయణ.**
- **ఒడిస్సా రాష్ట్రం నుంచి సొంత నిధులతో దుప్పట్లు పంపిణీ చేసిన ఆదినారాయణకు కృతజ్ఞతలు.**
- **లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 29.**మండలంలో మారుమూల లక్ష్మీపురం పంచాయితీ కోడాపుట్టులో 50 కుటుంబాలకు శీతకాలం నేపధ్యంలో చలిదుప్పట్లు అన్నపూర్ణ ఫ్యాషన్ బట్టల షాపు యజమాని ఆదినారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ.. ఒడిస్సా హట్టగూడ అన్నపూర్ణ ఫ్యాషన్ బట్టల షాపు యజమాని ఆదినారాయణ సొంత నిధులతో లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో కోడాపుట్టులో 50 పివిటిజి కుటుంబాలకు చలి దుప్పట్లు పంపిణీ చేయటం సంతోషకరం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు అనేకం చేసి పేదల మన్ననాలు పొందాలని ఆయన చేస్తున వ్యాపారం దిన దిన అభివృధి చెందాలని సర్పంచ్ త్రినాథ్ స్పష్టం చేశారు. గ్రామస్థుల తరుపున ఆదినారాయణకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఒడిస్సా రాష్ట్రం హాట్ గూడ దూర ప్రాంతం నుండి మారుమూల ప్రాంతం అయిన మా పంచాయితీ గ్రామంలో కేటాయించడం చాలా శుభపరిణమం అన్నారు. అనంతరం చలి దుప్పట్లు పంపిణీ దాత ఆదినారాయణ మాట్లాడుతూ.. మాకు హట్టగూడలో బట్టల షాపు ఉందనీ, అందులో భాగంగానే నావంతు సహాయంగా పేద ప్రజలకు చిన్న సహాయం చేస్తున్నానని అన్నారు. అనంతరం పి మోహన్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఏదో ఒకటి చేయాలని ప్రయత్నంలో భాగంగానే చిన్న సహాయం చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు సహాయం చేయటం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో కూడా సుమన్, పిసా సభ్యులు కె.మల్లేష్, గ్రామస్థులు బి నాగేష్, పూయు, జమ్మూ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.బి.పట్నంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ....







- **తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక .....**
- **నటుడుగానే కాకుండా రాజకీయాల్లోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చిన నేత ఎన్టీఆర్.....**
- **స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు......**

**నాతవరం, పెన్ పవర్ (:జనవరి 29)** మండలంలో గల ఎం.బి. పట్నం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఘనంగా ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు వర్రే తాతబ్బాయి,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్లి బాపన నాయుడు,వర్రే చరణ్, సాంబమూర్తి గ్రామ నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ కాలంలో దేవుడు ఎలా ఉంటాడో తెలియని పరిస్థితుల్లో ఎన్టీఆర్ రాముడు,కృష్ణుడి పాత్రలు పోషించి తెలుగు ప్రజల హృదయాల్లో దైవ సమానులుగా నిలిచిపోయారని,అందుకే నేటికీ అనేకమంది ఇళ్లల్లో పూజ గదుల్లో ఆయన ఫోటోలు కనిపిస్తాయని కొనియాడారు.కేవలం నటుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారని,తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. గతంలో రాజకీయాలు మగవారికే పరిమితమనే భావనను తుడిచివేస్తూ, స్థానిక సంస్థల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సహించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.1983లో ఎన్టీఆర్ ప్రారంభించిన ప్రస్థానం వల్లనే తాను 25 ఏళ్ల చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశం పొందానని తన రాజకీయ అనుభవాలను పంచుకున్నారు.విద్యారంగంలో ఆయన తెచ్చిన మార్పుల వల్లనే నేడు గ్రామాల్లోని పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదువుకోగలుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ,సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు,మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,మాజీ ఎంపీపీలు నేతల విజయ్ పారుపల్లి కొండబాబు,గన్నవరం పీఏసీఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు,నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం,తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ జోగు బాబు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి,మండల ముఖ్య నాయకులు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవ్‌లో హోరెత్తిన పడవ పోటీలు





* మంగమారిపేట వద్ద పోటీలకు జెండా ఊపిన ఎమ్మెల్యే గంటా, కలెక్టర్ హరేంధిర ప్రసాద్
* భీమిలి తీరానికి తరలివచ్చిన ప్రజలు, సందర్శకులు

**భిమిలి, పెన్ పవర్, జనవరి 29 :**విశాఖ ఉత్సవ్‌లో భాగంగా మంగమారిపేట సముద్రతీరంలో నిర్వహించిన బోట్ రేస్ పోటీ లు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.సమీప గ్రా మాలకు చెందిన మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఉ త్సవ్ షెడ్యూల్‌లో భాగంగా గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నాన్ మెకనైజ్డ్ బోట్ల రేస్ చిప్పాడ ఉప్పుగల్లి తీరంలో ప్రారంభమై భీమిలి జోనల్ కార్యాలయం తీరానికి సుమారు 2 కిలో మీటర్ల మేర సాగింది.మధ్యాహ్నం 3 గంటల అనంతరం మంగమారిపేట వద్ద మెకనైజ్డ్ బోట్ల రేస్ ప్రారంభమై భీమిలి వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర కొనసాగింది. రెండు విభాగాల్లో కలిపి మొత్తం 30 బోట్లు పాల్గొనగా, ఒక్కో బో టులో ముగ్గురేసి చొప్పున మొత్తం 90 మంది మత్స్యకారులు పోటీల్లో పాల్గొన్నారు.పడవ పోటీలను వీక్షించేందుకు భీమిలి తీరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, పర్యాటకులు చేరుకోవడంతో సముద్రతీరం సందడిగా మారింది. మత్స్యశాఖ, పర్యాటక శాఖ, క్రీడా శాఖల సంయుక్త ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధు ర్, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, పర్యాటక అధికారిణి మాధవి, క్రీడా అధికారిణి జూన్ గ్యాలియెట్, తహశీల్దార్ రామారావు, జోనల్ కమిషనర్, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు. మెకనైజ్డ్ బోట్ రేస్‌లో సీరం లక్ష్మణ్ ప్రథమ స్థానంలో నిలవగా, సీరం గణేశ్ ద్వితీయ స్థానం, గిరికిన రాజేశ్ తృతీయ స్థానం సాధించారు.

నాన్ మెకనైజ్డ్ బోట్ రేస్‌లో కాసారపు చిన పైడిరాజు ప్రథమ స్థానం, కాసారపు ధనరాజ్ ద్వితీయ స్థానం, కాసారపు పేర్రాజులు తృతీయ స్థానం దక్కించుకున్నారు.

ఈ రెండు విభాగాల్లో విజేతలకు జనవరి 31వ తేదీన ఆర్కే బీచ్ ప్రధాన వేదికపై జరిగే విశాఖ ఉత్సవ్ ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు.




03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## లోక శాంతిఅవయవ దానానికి సందేశం

* విశాఖలో 29 కిలోమీటర్ల 'వాక్ ఫర్ పీస్' యాత్ర




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 29 :**లోకమంతటా శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ, అవయవ దానంపై అవగాహన పెంపొం దించాలనే ఉద్దేశంతో విశాఖపట్నంలో గురు వారం 'వాక్ ఫర్ పీస్' శాంతి నడక యాత్ర ఘనంగా నిర్వహించారు. విశాఖ బీచ్ రోడ్డులోని యోగా విలేజ్ వద్ద బుద్ధుని విగ్రహం నుంచి భీమిలి యోగా రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ వరకు సుమారు 29 కిలోమీటర్ల మేర ఈ పాద యాత్ర కొనసాగింది. ఉదయం 7 గంటలకు ప్రా రంభమైన ఈ యాత్రకు విశేష స్పందన లభించింది.అమెరికాలో పలు రాష్ట్రాల మీదుగా లోక శాంతి కోసం కొనసాగుతున్న బౌద్ధ భిక్షువుల పాదయాత్ర నుంచి ప్రేరణ పొందిన బూసి ప్రగ్నా నంద్, తన పుట్టినరోజు సందర్భంగా మిత్రులు భగవాన్ గర్లంకతో కలిసి ఈ శాంతి యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగ్నానంద్ తన అవయవాలు మరియు శరీరాన్ని మరణా నంతరం ఆంధ్రా మెడికల్ కాలేజీకి దానం చేస్తూ సంబంధిత పత్రాలను అధికారికంగా సమర్పిం చారు. ఈ చర్య అందరిలో అవయవ దానంపై మరింత చైతన్యాన్ని కలిగించింది.కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, లీడర్ అధినేత వి.వి. రమణమూర్తి మాట్లాడుతూ, ఇటువంటి లోక శాంతి యాత్రలు మరిన్ని జరగాలని, సమా జంలో మానవతా విలువలను పెంపొందించే ఈ నడక విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను అభినందించారు.

## సెంటు భూమి గృహ స్వాధీన పత్రాలు అందజేత

* గత ప్రభుత్వంలో అభ్యర్థుల ఎంపిక,ఇచ్చిన హామీ పత్రాలు
* గృహ నిర్మాణం కోసం కుదిరిన ఒప్పందం,లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలు





**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి 29:**జీవీఎంసీ 23వ వార్డ్

విశాఖ తూర్పు నియోజకవర్గ స్వర్ణ వార్డు 5 పరిధిలో వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ,అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, ఆధ్వర్యంలో శాసనసభ్యులు వెలగపూడి ఆదేశాల మేరకు పద్మనాభం మండలం నరసాపురం గ్రామంలో సెంటు భూమి స్థలములో గత ప్రభుత్వం ఇల్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులను ఎంపిక చేసి హామీ పత్రాలు ఇవ్వగా జెపిఆర్ కన్స్ట్రక్షన్ సంస్థతో గృహ నిర్మాణం కొరకు ఒప్పందం కుదుర్చుకొని నిర్మాణం పూర్తి చేసినందున సదరు లబ్ధిదారులకు గృహస్వాదీన పత్రాలను తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సచివాలయం సిబ్బంది సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు , కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి, పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకోవటం జరిగింది . దీనికి ప్రజలు స్పందిస్తూ కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని, వార్డులో అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి,ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు, వడిసెల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి కరణం సంజీవరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కనకల శ్రీనివాసరావు,కుర్రి లక్ష్మి,షేక్ సైరాబాను,రామచంద్ర, శ్రీనివాస్,రెడ్డి సత్తిరాజు, మాధవ సాహు,సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు. .

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



* ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన కల నూతన అంగన్వాడి భవన నిర్మాణంతో నెరవేరుతుంది.
* జర్రెల పంచాయతీ సర్పంచ్ బోర్గం భాగ్య వతి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 29.**మండలంలో గల జర్రేల గ్రామ పంచాయితీ కేంద్రంలో నూతన అంగన్వాడి భవనం నిర్మాణనికి సర్పంచ్ భాగ్యవతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి భవనంలేక పంచాయతీ ప్రజలు, అంగన్వాడి చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆమె అన్నారు. గతంలో 2017-18సం లో స్లాబ్ లెవెల్ వరకు పనులు జరిగి, అంగన్వాడి భవనం అసంపూర్తిగా ఆగిపోయినట్లు ఆమె అన్నారు. తమ హయాంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలనే పట్టుదలతో నేడు ఐదు లక్షల రూపాయలతో పాత భవనం కోసం కొంత ఏంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు తీసుకుని రావటం జరిగింది అని ఆమె అన్నారు. అంగన్వాడి భవనం, పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీ భవనం 10లక్షలు, అంగన్వాడి భవనం 5లక్షలు మొత్తం15 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయిందని, ఆ నిధులతో భవనాలు పూర్తి అవుతుందని ఆమె అన్నారు. పంచాయితీలో భవనాలు లేకపోవడంతో ఎవరి ఇంటి దగ్గర లేదా చెట్టు దగ్గర కూర్చొని అధికారులు వచ్చినప్పుడు కార్యకలాపాలు జరుపుకునే వారనీ, నేడు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినందున సంతోషంగా ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పరశురామ్, వైసీపీ పార్టీ నేత ఎన్ సురేష్, వి ఆర్ పి ఆనంద్, అంగన్వాడి కార్యకర్త స్వాతి, నాగరాజు, గాసిరం, ప్రభాకర్, రాధాకృష్ణ, త్రినాథ్, మూర్తి, గ్రామ పెద్దలు కార్తీక్, లోకినాథ్, గేన్ను, కేశవరావు, రాజు, డొంబు, భగీరథి, బుద్ధు, ఉమా, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో అభివృద్ధి పనులకు స్పీకర్ శ్రీకారం



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 29) :** గొలుగొండ మండలంలోని ఏ.ఎల్. పురం, చీడిగుమ్మల మరియు కృష్ణదేవిపేట గ్రామాల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏ.ఎల్. పురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ. 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. హైస్కూల్ స్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం అందించాలనే లక్ష్యంతో 10 కంప్యూటర్లు, 2 ట్యాబ్‌లు మరియు ఇంటర్నెట్ సౌకర్యంతో ఈ ల్యాబ్‌ను సిద్ధం చేసినట్లు, దీని ద్వారా రోజుకు 50 నుండి 60 మంది విద్యార్థులకు శిక్షణ అందుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో హోమియోపతి వైద్యాన్ని ప్రోత్సహించేందుకు ఆయుష్ విభాగం ద్వారా రూ. 30 లక్షలతో నిర్మించనున్న హోమియో ఆసుపత్రి భవన నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపన చేశారు.

అనంతరం చీడుగుమ్మల గ్రామం నుండి అడవి రాజబాబు గుడి వరకు ఉన్న 2.4 కిలోమీటర్ల మేర ధ్వంస మైన రహదారి పునరుద్ధరణకు రూ. 1 కోటి రూపాయలు పనులకు శంకుస్థాపన చేశారు. కృష్ణదేవిపేట గ్రామంలో ఇప్పటికే రూ. 60 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల పనులు, రూ. 89 లక్షలతో అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు పార్కులో దెబ్బతిన్న హాల్ మరమ్మతుల కోసం రూ. 10 లక్షలు, పార్కులో విద్యుత్ సమస్య పరిష్కారానికి హోం మంత్రి అనిత సహకారంతో రూ. 5 లక్షల వ్యయంతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయం ఉండాలని, ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామాభివృద్ధి కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజమండ్రి నుండి విజయనగరం వరకు జాతీయ రహదారి రావడం వల్ల ఈ ప్రాంతంలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు, మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్, టిడిపి గ్రామ నాయకులు, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్, స్థానిక నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పెదవలసలో భోడేశ్వరస్వామి జాతర ప్రారంభం!

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామంలో స్వయంభుగా వెలసిన భోడేశ్వరస్వామి జాతర వైభవంగా ప్రారంభమైంది. గత యాభై సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పెదవలస, చాపరతిపాలెం,రంపుల గ్రామాలకు చెందిన గిరిజనులు కమిటీగా ఏర్పడి ఈ జాతరను నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రత్యేక పూజలతో జాతర ప్రారంభమై, నాలుగు రోజులపాటు జరగనుంది. జాతరకు



వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, ప్రసాదం, ఇతర మౌలిక వసతులను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనసైనికులు సమిష్టిగా పనిచేయాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీలో గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు సమావేశమై పార్టీ అభివృద్ధిపై సమిష్టిగా చర్చించారు.ఈ సమావేశం రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్, పాడేరుఅరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య మార్గదర్శకంలో పనిచేయాలని. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి జనసేన కార్యకర్త, నాయకుడు కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.ప్రతి మారుమూల ప్రాంతంలో సైతం జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ గూడెం కొత్త వీధి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు,వంచుల జనసేన పార్టీ అధ్యక్షులు కూడా మధు,వంచుల పంచాయతీ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, వంచుల పంచాయితీ జనసేన పార్టీ కార్యదర్శి పాంగి శ్రీను, రింతాడ పంచాయతీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్,రింతాడ పంచాయతీ కార్యదర్శి సాగిన బ్రహ్మాజీ,చింతపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్, జనసేన పార్టీ చింతపల్లి యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, పెదబరడ జనసేన పార్టీ అధ్యక్షులు కూడా రామకృష్ణ, చింతపల్లి జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిన్ని రాజబాబు. తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ప్లేయర్లకు బిగ్ షాక్.. మూడు ఫార్మాట్లకు ఒకే కెప్టెన్‌ను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ లో ఊహించని నిర్ణయం తీసుకొని ఆశ్చర్యపరిచింది. అనుభవం లేని ఒక యువ ప్లేయర్ కు ఏకంగా మూడు ఫార్మాట్లకు కెప్టెన్ గా ఎంపిక చేసింది. 28 ఏళ్ల బౌలింగ్ ఆల్ రౌండర్ సోఫీ మోలినెక్స్ ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుందని ప్రకటించింది. అలిస్సా హీలీ స్థానంలో మోలినెక్స్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించనుంది. భారత మహిళల జట్టుతో జరగనున్న టీ20 సిరీస్ నుంచి మోలినెక్స్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టనుంది. తహ్లియా మెక్‌గ్రాత్, ఆల్ రౌండర్ ఆష్లీ గార్డ్నర్ లాంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ మోలినెక్స్ సారధ్య బాధ్యతలు అప్పగించడం విశేషం.

ఫిబ్రవరి, మార్చి నెలలో భారత మహిళల జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ టూర్ లో భాగంగా ఇరు జట్లు మూడు ఫార్మాట్ లు డతాయి. ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు టీ20 సిరీస్.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు వన్డే సిరీస్ జరుగుతుంది. ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. ఈ టూర్ లో మోలినెక్స్ కేవలం టీ20 జట్టుకు మాత్రమే కెప్టెన్సీ చేయనుంది. అలిస్సా హీలీ వన్డే, టెస్ట్ జట్టును నడిపిస్తుంది. హీలీ అంతర్జాతీయ క్రికెట్ లో ఇదే చివరి సిరీస్. ఈ సిరీస్ తర్వాత హీలీ నుంచి టెస్ట్, వన్డే, టీ20 పగ్గాలను మోలినెక్స్ చేపడుతుంది.

ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా ప్రకటించిన తర్వాత సోఫీ మోలినెక్స్ సంతోషం వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియా కెప్టెన్‌గా ఎంపికవడం నిజంగా గౌరవం. నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈ ఆస్ట్రేలియా మహిళా జట్టుపై జట్టుపై అలిస్సా ఎంతగానో ప్రభావం చూపించింది. మాకు చాలా పటిష్టమైన జట్టు ఉంది. జట్టులో ఎంతోమందికి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. కలిసి పని చేసి జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఎదురు చూస్తున్నాను". మోలినెక్స్ చెప్పుకొచ్చారు.

**ఆస్ట్రేలియా కెప్టెన్సీకి హీలీ గుడ్ బై:**

ఆస్ట్రేలియా తరపున అత్యుత్తమ మహిళా క్రికెటర్లలో ఒకరైన అలిస్సా హీలీ తన అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. బుధవారం (జనవరి 13) హీలీ తన రిటైర్మెంట్ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మార్చిలో టీమిండియాతో జరగబోయే వన్డే

సిరీస్ తన కెరీర్ లో చివరిదని ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కెప్టెన్ తెలిపింది. ఈ టూర్ లో భాగంగా పెర్త్‌లో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ తో పాటు ఒక టెస్ట్ మ్యాచ్ కు హీలీ చివరిసారిగా నాయకత్వం వహిస్తుంది. అయితే టీ20 సిరీస్ కు మాత్రం ఈ ఆసీస్ దిగ్గజం అందుబాటులో ఉండదు. ఎందుకంటే ఆమె 2026 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఆడదు. కాబట్టి టీ20 సిరీస్ ఆడినా పెద్ద ప్రయోజనం ఉండదు.

## ఫుట్ వర్క్ లేకుండా వికెట్లు వదిలేసి నిలబడతావా.. శాంసన్ ఔటైన తీరుపై గవాస్కర్ విమర్శలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. న్యూజిలాండ్ తో జరుగుతున్న టీ20 సిరీస్ లో భాగంగా ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో తనకు ఇష్టమైన ఓపెనింగ్ ప్లేస్ అప్పగించినప్పటికీ శాంసన్ తాను ఆడిన తొలి 3 మ్యాచ్‌ల్లో 16 రన్స్ మాత్రమే చేసి నిరాశపరిచాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ప్రతి మ్యాచ్ లో ఆడే అవకాశం వచ్చినా ఉపయోగిచుకోవడంలో విఫలమయ్యాడు. బుధవారం (జనవరి 28) కివీస్ తో జరిగిన నాలుగో టీ20లో 24 పరుగులు చేయి మరోసారి నిరాశపరిచాడు.

వైజాగ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో శాంసన్ ఆరంభంలో మంచిగా ఆడినప్పటికే తన ఇన్నింగ్స్ ను భారీ స్కోర్ గా మలచడంలో విఫలమయ్యాడు. 24 పరుగుల వద్ద కివీస్ కెప్టెన్ సాంట్నర్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డయ్యాడు. శాంసన్ ఔటైన తీరుపై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శల వర్షం కురిపించాడు. కామెంట్రీ చేస్తూ గవాస్కర్ ఇలా అన్నాడు.. " శాంసన్ కు అసలు ఫుట్ వర్క్ లేదు. వికెట్లు వదిలేసి అలా నిలబడ్డాడు. రూమ్ తీసుకొని ఆఫ్ సైడ్ ఆది ఉండాల్సింది. లెగ్ స్టంప్ కు దూరంగా జరిగి మూడు స్టంప్స్ వదిలేస్తే ఏ బౌలర్ అయినా బౌల్డ్ చేయకుండా ఎలా ఉంటాడు. శాంసన్ ఔటైన విధానం చిరాకు తెప్పిస్తుంది". అని శాంసన్ పై గవాస్కర్ ఫైరయ్యాడు.

**50 పరుగులతో టీమిండియా ఓటమి:**

న్యూజిలాండ్ తో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఓడిపోయింది. బుధవారం (జనవరి 28) విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో 50 పరుగుల తేడాతో మన జట్టుకు పరాజయం తప్పలేదు. 216 పరుగుల భారీ ఛేజింగ్ లో టీమిండియా విజయం కోసం దూబే (23 బంతుల్లో 65: 3 ఫోర్లు, 5 సిక్సర్లు) అసాధారణంగా పోరాడినా మిగిలిన వారు విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి సిరీస్ లో తొలి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఇండియా 18.4



ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది.

**వరల్డ్ కప్ లో ఓపెనర్ గా శాంసన్ కు చెక్:**

న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన నాలుగు టీ20 మ్యాచ్ ల్లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్ ల్లో కలిపి 40 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు.మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

## అభిషేక్, హెడ్, బట్లర్ కాదు.. అతడే వరల్డ్ కప్ టాప్ స్కోరర్: స్టెయిన్ జోస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఫ్యాన్స్ ఈ మెగా టోర్నీ కోసం ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. సొంతగడ్డపై జరగనుండడంతో టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. టోర్నీకి ముందు సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ డేల్ స్టెయిన్ 2026 టీ20 వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు ఎవరు చేస్తారో అంచనా వేశాడు. 2026 ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిని అంచనా వేయమని ఒక యూజర్ స్టెయిన్‌ను అడిగినప్పుడు.. తన దేశానికే క్వింటన్ డి కాక్ పేరు చెప్పుకొచ్చాడు. 2025 అక్టోబర్ లో రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకొని అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన డికాక్ అద్భుతంగా రాణించాడు. గత ఏడాది చివర్లో ఇండియాతో జరిగిన టీ20 సిరీస్ లో దుమ్ములేపాడు. చండీఘర్ వేదికగా జరిగిన రెండో టీ20లో కేవలం 46 బంతుల్లో 90 పరుగులు చేసి తన మార్క్ చూపించాడు. ఇదే సిరీస్ లో చివరి మ్యాచ్ లో 35 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఇదే సూపర్ ఫామ్ ను డికాక్ సౌతాఫ్రికా టీ20 లీగ్ లో చూపించాడు. 12 మ్యాచ్ ల్లో 390 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు.

**తొలిసారి 20 జట్లతో టీ20 వరల్డ్ కప్:**

క్రికెట్ ప్రపంచంలో అత్యంత రసవత్తరంగా, ఫ్యాన్స్ థ్రిల్లింగ్ గా ఫీలయ్యే ఇండియా-పాక్ జట్ల మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరగనుంది. ఇండియా, పాకిస్తాన్ , అమెరికా(ఖూూ), నమీబియా, నెదర్లాండ్స్ ఒకే గ్రూపులో ఉన్నాయి. ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి.

భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

# డార్లింగ్ ని చూసి కింగ్ భయపడుతున్నాడా?



త్రిప్తి డిమ్రీ యొక్క టైమ్‌లెస్ వైట్ మ్యాజిక్



పాన్ ఇండియాలో ఒకేసారి ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అయిన సన్నివేశం ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. బాక్సాఫీస్ వద్ద నువ్వా? నేనా? అన్నట్లు తపలడాల్సి ఉంటుంది. ఏ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఆ సినిమాదే అప్పర్ హ్యాండ్. యావరేజ్ టాక్ వచ్చినా సినిమా సక్సస్ ఫుల్ చిత్రం ముందు నిలబడటం కష్టం. ఇలాంటి సన్నివేశాన్ని షారుక్ ఖాన్ ఓసారి చూసారు. ఓ ఏడాది షారుక్ ఖాన్ నటించిన -డంకీ-, ప్రభాస్ నటించిన -సలార్- చిత్రాలు ఒకేసారి రిలీజ్ అయ్యాయి. అప్పటికే షారుక్ ఖాన్ -పఠాన్-, -జవాన్- విజయాలతో మంచి ఫాంలో ఉన్నాడు.ఆ రెండు సినిమాలు 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించాయి. దీంతో రెట్టించిన నమ్మకంతో -డంకీ- చిత్రాన్ని 2023 డిసెంబర్ 21 న రిలీజ్ చేసాడు. ఆ మరుసటి రోజేనే ప్రభాస్ నటించిన -సలార్ సీజ్ ఫైర్- రిలీజ్ అయింది. అప్పటికే రెండు సినిమాల మధ్య టఫ్ ఫైట్ తప్పదని నెట్టింట మీడియా కథనాలు వెడెక్కించాయి. కానీ నిరిలీజ్ అనంతరం ప్రభాస్ వేగాన్ని షారుక్ ఖాన్ తట్టుకోలేకపోయాడు. -డంకీ- యావరేజ్ టాక్ రాగా, -సలార్- బ్లాక్ బస్టర్ టాక్ రావడంతో తేలిపోయింది. -డంకీ- 400 కోట్ల వసూళ్లను సాధించగా సలార్ 800 కోట్ల వసూళ్లతో టాప్ లో నిలిచింది.అదే -సలార్- రిలీజ్ లేని సమయంలో -డంకీ- రిలీజ్ అయి ఉంటే మంచి వసూళ్లను సాధించేదని ట్రేడ్ పండితలు అంచనా వేసారు. నార్త్ మార్కెట్ లోనే -డంకీ-పై ఆ రకంగా పంచ్ పడింది. ఈ నేపథ్యంలో తాజాగా 2027లోనూ ప్రభాస్-షారుక్ ఖాన్ తలపడే సన్నివేశం ఎదురైంది. ప్రభాస్ నటిస్తోన్న -స్పిరిట్- మార్చిలో రిలీజ్ డేట్ ను లాక్ చేసుకుంది. సరిగ్గా అదే సమయంలో షారుక్ ఖాన్ నటిస్తోన్న -కింగ్- చిత్రాన్ని కూడా రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ గత అనుభవం దృష్ట్యా కింగ్ చిత్రాన్ని ప్రీ పోన్ చేస్తున్నారు.ప్రభాస్ తో పోటీ పడటం కంటే ఇదే ఏడాది డిసెంబర్ లో క్రిస్మస్ కు రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. హాలీవుడ్ మూవీ -అవెంజర్స్ తో పోటీ పడటానికైనా షారుఖ్ సిద్ధపడ్డారు కానీ, ప్రభాస్ - సందీప్ వంగా మాస్ సునామీకి అడ్డంగా నిలబడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మరి క్రిస్మస్ రేసులో షారుఖ్ గెలుస్తాడా? లేదా? అన్నది చూడాలి. అయితే డిసెంబర్ నెల మాత్రం షారుక్ ఖాన్ కి బాగా కలిసొచ్చిన మాసం. సక్సెస్ సెంటిమెంట్ ను రిపీట్ చేస్తాడని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఇదే సినిమాతో షారుక్ ఖాన్ తనయ సుహాన్ ఖాన్ కూడా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే.



ప్రియాంక జవాల్కర్ టాలెంట్, ఆకర్షణ

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965